# పేమ హోలీ

గంగకి ఇప్పుడు పదిహేడో సంవత్సరం. ఆమె పుట్టి పెరిగాయి మూడు సంవత్సరాలు గడిచేయి. తన పసుపు కుంకుమ చెరిగిపోయి, లోకంలోని సుఖసౌఖ్యాల ద్వారం మూసి వేయబడిందని ఆమె ఎరుగును. ఇక మరి దుఃఖిస్తూ, ఏడుస్తూ వున్నందువల్ల ఏం ఫలం? తిరునాళ్లకి వెళ్ళినవాళ్లందరూ మిఠాయి పొట్లాలు, పూలమాలలతో తిర్గి రారుగదా? అలంకరింపబడివుండే ఆ దుకాణాలు, ఆ దుకాణాల్లో వున్న వస్తువులను చూసే తృప్తి పొందుతుంటారు. ఉదాసీనంగా తలదించుకొని, తన భాగ్యాన్ని దూషించుకోడం గంగని ఎవరూ ఎప్పుడూ చూడలేదు. తెల్లవారకముందే నిద్రలేచి పశువుల కొట్టం ఊడ్చి, పశువులకు మేత వేస్తుంది. పేడ ప్రోగుచేసి పిడకలు కొట్టి పాలు తీయడం కోసం అప్పుడు అన్నను లేపుతుంది. బావి నుండి నీళ్లుమోసి యింట్లో పనులు. మొదలు పెడుతుంది. ఇదీ ఆమె నిత్యకృత్యం. గ్రామంలోని పెద్దముసలోళ్లు ఒకమాదిరి నవ్వును పోలికిస్తూ ఆమెతో పరిహాసాలాడారు. అత్తవారి యింటి నుండి వచ్చిన ఆడపిల్లలు ప్రత్యేకత నిండిన మాటలతో అక్కడి కథను పూసగుచ్చినట్లు పరిహాసంగా చెబుతుంటారు. ఆమె వైధవ్యానికి అందరూ సానుభూతి చూపేవారు. ఏ చిన్న పొరపాటు జరిగినా తల్లి, వదిన అన్నలకు చివాట్లు తిరుతుంటాయి. కాని, గంగ మాత్రం అన్నిటి నుండి క్షమార్హురాలైంది. ఆమెను దైవమే కొట్టేడు — ఇక ఆమెను ఎవరు తిట్టాలి! ఏ విషయాలు ఆమెను బాధిస్తాయో వాటి అస్తిత్వమే లేదు ఆమెలో. పొంగుతున్న ఆ వయస్సాగరంలో ఉద్రేక తరంగాలు లేవు. ఛీత్కా[illegible] చెదలబారిన పరిస్థితి లేదు నిశ్చల శాంతి సామ్రాజ్యం.

హోలీ పండగ వచ్చింది. అందరు స్త్రీపురుషులు రంగు చీరలు ధరించారు. రంగులేని సాదా చీర కట్టుకుంది గంగ. "రంగు చీర యిస్తాను కట్టుకో" అన్నగారి అంది. "వద్దులే అమ్మా, ఇదే వుండనీయ్" అంది తను కట్టిన చీర చూపుతూ గంగ. స్నేహితులతో కలసి గంగ వదిన ఉత్సవానికి వెళ్ళింది. వంట చేయడానికి వంట గదికి వెళ్ళింది గంగ. దీనిలోనే వుంది ఆమె ఆనందం!

సాయంత్రం అయింది. పొరుగు గ్రామస్థులు హోలీ క్రీడ ఆడడంకోసం వచ్చారు. గంగ తండ్రి వైపు అభ్యాగతులకు యివ్వడానికి భంగు తయారు చేయించాడు... ఉప్పుండి, తియ్యనిది వేయిపేయగా చేసింది గంగ. ఆమె సోదరుడు అతిథులకు యిస్తున్నాడు — ఆమె అందిస్తూంది. తలవాల్చుకొని త్రాగి వెళ్ళిపోతున్నారు యువకులు. వృద్ధులు కొందరు గంగని క్షేమ సమాచారాలడుగుతున్నారు. కొందరు పరిహాసకోలాడుతున్నారు "ఏమే గంగీ, వదిన నీకు తిండి పెట్టడం లేదంటే ఇలా బక్కచిక్కిపోయావ్." ఈ మాటలకి గంగ నవ్వేది. ఆమె శరీరం ఆమె అదుపులో వుంటేగదా! ఎందుకయిపోతూందో ఇంత లావు తనకే తెలియదు.

బంగు త్రాగడం పూర్తి అయింది. పిదప బృందగానం ప్రారంభమైంది. గంగ వాకిట్లో నిల్చొని వింటోన్నది. యువక ఠాకూర్ ముందు చరణం అందిస్తూ పాడుతున్నాడు. ఎంత చక్కని కంఠం! ఎంత మాధుర్యంగా వుంది! ఆనందలహరులు గంగలో తరంగితమౌతున్నాయి. లోపల వున్న తల్లి లోనికి రమ్మని ఎన్నోమార్లు పిలిచింది. గంగ వెళ్ళలేదు. చివరికి వెళ్ళిందే కాని, ఆ వెంటనే తిరిగి వచ్చివేసింది. ఆమె ధ్యానమంతా ఆ కంఠంలో విలీనమైపోయింది. ఏమో—ఆమెను ఏమాకర్షించిందో! ఏది బంధించివేసిందో! ఠాకూర్ కూడా మధ్యమధ్య గంగవంక ఓరచూపు పోనిచ్చి మధురంగా పాడేస్తున్నాడు. ఇంత గాన ప్రజ్ఞ అతనిలో ఎప్పుడు పుట్టుకొచ్చింది! అని మిత్రులు చకితులైపోయారు. పెద్దోకలు పుచ్చుకొని అందరూ నిష్క్రమించారు. గంగ ఇంకా అక్కడే నిల్చొనివుంది. ఠాకూర్ వెళ్ళిపోతూ ఆమెపైని దృష్టి సారించి వెళ్ళిపోయాడు.

"ఆ పాడిం దెవరు నాన్నా?" అని తండ్రిని అడిగింది గంగ.

"కోటాయి గ్రామం. ఖుషసింహుని కుమారుడు గరీబ్‌సింహుడు. ప్రతి సంవత్సరం వచ్చి పాడేవాడు. అతడు చనిపోయాడు — ఇక గరీబ్ ఠాకూరే వస్తాడు" అన్నాడు తండ్రి.

పొలంనుండి పశువులు రావడం చూసి వాటిని కట్టడానికి వెళ్ళిపోయింది గంగ.

కొన్ని నెలలు గడిచాయి. గంగ పిడకలు చరుస్తూవుంది. తలవాల్చుకొని ఆ ఠాకూరే గుమ్మంబాటి వెళ్ళిపోతుండడం చూసింది గంగ. గబాలున ఆ పని వదిలివేసి లేచింది. యింట్లో మగవారు లేరు. "కూర్చోండి

అనుసరణ:

## శ్రీ రాయపూడి రామకృష్ణారావు

ఠాకూర్—కాసేపు కూర్చుని వెళ్ళండి" అని చెప్పాలనుకుంటూవుంది. ఆమె నోటినుండి మాట వెగలిరావడం లేదే! గుండెలు వేగంగా స్పందించసాగేయి. ఆమెను దరి విచిత్రమైన గాబరా ఆవేశించింది. ఏం చెయ్యాలి? ఎలా అదుపు చెయ్యాలి? గరీబ్ ఆమె వైపు తదేకంగా చూసి కన్నులు కందరిక వాల్చివేసుకున్నాడు. ఆ చూపులో ఏమున్నదో కాని గంగ శరీరం పులకితమైపోయింది. వణుకుతూ లోపలికి వెళ్ళి "ఆ ఠాకూర్ వచ్చి వెళ్ళిపోతున్నాడు. గరీబ్ సింహుడే అమ్మా" అని తల్లితో చెప్పింది. "ఏదో పనిమీద వచ్చివుంటాడులే" అంది తల్లి. గంగ బయటకొచ్చి చూసింది. ఠాకూర్ వెళ్ళిపోయాడు. వెళ్ళి తిరిగి పనిలో నిమగ్నమైపోయింది. పిడకలు సరిగా రావడం లేదు. విచ్చిపోతున్నాయి. చేయి తనంతట తానే ఆగిపోతున్నది. గంగ తృళ్ళిపడుతూ

తిరిగి పని ప్రారంభించుచుండెను. ఎక్కడో దూరాన్నుండి కంఠధ్వని ఆమె చెవులలోకి ప్రవేశించుచున్నట్లుగా వుండెను. ఆ వీక్షకే ఆమె నయనాలు ముందు స్థిరపడిపోయింది. దానిలో ఏ ఇంద్రజాలం వుందో? ఏ మాయ వుందో? అది తన మూగ భావంలో ఏమిటో చెప్పింది. గంగకూడ విన్నది. ఏమని చెప్పిందో? ఇది ఆమెకు గ్రాహ్యం కాలేదు కాని, ఆ దృష్టి ఆమె కండ్లలో నివాసమైపోయింది.

రాత్రి మెలకువ వచ్చినా అప్పుడూ ఎదురుగా కనపడుతోంది ఆ చూపు. స్వప్నంలో కూడా ఆ చూపే కనపడుతోంది.

కొన్ని మాసాలు గడిచాయి. ఒకరోజు సాయంకాలం గంగ తండ్రి వీధి అరుగుమీద కూర్చొని రాట్నం తిప్పుతున్నాడు. తలుపులదగ్గర నిలబడుతున్న గంగ "నాన్నా నాన్నా ఠాకూర్!" అని కేక వేసింది.

మైకూ శిరస్సు పైకెత్తి చూశాడు. గరీబు సింహుడు ఆ దారిన వస్తున్నాడు.

"ఎక్కడికోయ్ ఠాకూర్! కొంచెం ఆరాం అయినా పుచ్చుకొని పో" అన్నాడు మైకూ.

వచ్చి చాపమీద కూర్చున్నాడు. అతని ముఖం దిగులు చెంది వుంది. జబ్బుపడ్డవాని లాగున వున్నాడు.

"ఏం జ్వరపడ్డావా ఏంటి?" అని అడిగేడు మైకూ.

"లేదే దాదా!" అన్నాడు ఠాకూర్.

"మరి అలా వున్నావు. అప్పులవాళ్ళు పీడిస్తున్నారా?" అన్నాడు మైకూ.

"దాదా, సొమ్ము వుండగా నాకేమిటి చింత!" అన్నాడు ఠాకూర్.

"బాకీలు తీర్చివేశావా?" అని అడిగేడు మైకూ.

"ఆ దాదా, బాకీలన్నీ తీర్చేశాను" అన్నాడు ఠాకూర్.

"వెళ్ళి కొంచెం మంచినీళ్ళు పట్టుకురావమ్మా. అన్నయ్య వుండే హుక్కా తీసుకురమ్మని దానితో చెప్పు" అని గంగతో చెప్పాడు మైకూ.

"హుక్కా వద్దులే దాదా నేను త్రాగను" అన్నాడు ఠాకూర్.

"పుగాకు యింట్లోదేలే. దయచేసి చూడు. త్రాగుతుంటావుగా" అన్నాడు మైకూ.

"ఇంత అనుగ్రహిస్తున్నావు. కానియ్యి దాదా, నాన్న ఎదుట నేను ఎప్పుడూ త్రాగలేదు. ఆ స్థానంలో నిన్ను భావించుకుంటున్నాను" అన్నాడు ఠాకూర్.

ఇలా అంటున్నప్పుడు అతని కండ్లలో అశ్రువులు నిండేయి. మైకూకు కూడ మనసు పులకరించింది. లోపల కోట్ల పట్టుకొని వున్న గంగ విగ్రహంవలె అలా నిల్చొని వుండిపోయింది. ఆమె సర్వ చైతన్యం, భావనలు అన్నీ గరీబ్ సింహుని మాటల దగ్గరే నిలిచిపోయాయి. ఆలోచించడానికి, ఏ పని చేయడానికి ఆమెలో శక్తిలేదు—ఆహా! ఎంత వినయం—ఎంత సౌజన్యం—ఎంత గౌరవం!

ఏమమ్మ, ఇంకా ఇక్కడే నిలుచున్నావే. మంచినీళ్ళు తెమ్మని చెప్పానుగదా" అన్నాడు గంగని మైకూ.

గంగ ఉలిక్కిపడింది. గబగబ యింట్లోకి వెళ్ళింది. గ్లాసు తెల్లగాతోమి దానిలో చెరకు పానకం పోసింది.

"ఎవరొచ్చేరే గంగా?" అని అడిగింది తల్లి.

"అతడే అమ్మా. ఆ ఠాకూర్ గరీబ్ సింహుడు. అమ్మా పాలు లేవటే? పానకంలో కలపాలి" అంది తల్లితో.

"లేకపోవడం ఏమిటే—కుండలో చూడు" అని చెప్పింది తల్లి.

పై మీగడంతా ఎత్తి పానకంలో కలిపి తెచ్చింది. ఠాకూర్ ఆమెవైపు చూశాడు. గంగ తలవంచుకుంది. ఎందుకో ఈ సిగ్గు!

పానకం త్రాగి శలవు తీసుకొని వెళ్ళిపోయాడు ఠాకూర్.

"ఎంత చిక్కిపోయాడో" అన్నాడు మైకూ.

"ఏం, ఎందుకలాగయిపోయాడు?" అని అడిగింది గంగ.

"చింత. నా కేమయింది? ఒంటరివానికి—పెద్ద కుటుంబం—ఏం చేస్తాడు" అన్నాడు తండ్రి.

రాత్రి నిద్రపట్టలేదు గంగకి. "అతనికున్న చింత ఏమిటో? నాన్నతోనైనా చెప్పలేదు. ఎందుకింత సంకోచం, అయ్యో ఎలా చిక్కిపోయాడో!" అనుకుంది.

ఆ మర్నాడు ఉదయం తల్లిని అడిగింది. "అమ్మా, ఠాకూర్ ఇప్పుడు ఇంతగా చిక్కిపోయాడేమి?"

"తండ్రి బ్రతికుండగా తింటూ కులాసాగా తిరుగుతుండేవాడు. ఇప్పుడు యింటిభారం నెత్తిమీద పడింది" అంది తల్లి.

ఈ సమాధానం గంగని తృప్తిపర్చలేకపోయింది. తండ్రి చెంతకు వెళ్ళి "నాన్నా ఎందుకింత చింతపడతాడు అతన్ని ఓదార్చలేకపోయావా?" అని అడిగింది.

దగ్గరకు తీసి మైకూ ఆమెను ఉరిమి చూశాడు.

"పో, లోపలికి, నీ పనేదో చూసుకో" అని కసరివేశాడు.


ఆమె మీద పిడుగుపడినట్టయింది. తండ్రి కోపగించుకొని ఇటువంటి కఠిన సమాధానం ... "అయ్యో తండ్రికి అతనిపై దృష్టి లేదు. అతని హితులెవ్వరూ లేరు. ఎవరు ఓదారుస్తారు? ఈ పర్యాయం అతడు వస్తే స్వయంగా నేనే ఆ పని చేస్తాను" అని నిశ్చయించుకుంది.


## ప్రియ సోదరీమణులారా!

నేను వర్తకునిగాదు, డాక్టరునుగాదు, మీలాగే ఒక గృహిణిని. పెండ్లి అయిన ఒక సం॥ నకే నాకు భయంకరమైన "ల్యూకోరియా" (శ్వేతస్రావం) వ్యాధి వచ్చింది. నాకు సరిగా బహిష్టు అయ్యేదికాదు. అప్పట్లో ఒకే బాధ, నాకు శ్వేతస్రావం వలన రోజు రోజుకు బలహీనం అధికమై, రక్తం తగ్గినందున ముఖంలో కాంతిలేక, నిస్సత్తువ, నడుములో బాధ, తలనొప్పి అధికంగా వుండేవి. వృధాగా నా భర్త వందల కొద్ది ధనం నా కొరకు వ్యయపర్చినారు. ఈ విధంగా రెండు సం॥లు బాధపడ్డాను. అదృష్టవశాత్తు ఒక సన్యాసి భిక్షకు మా యింటికి వచ్చాడు. నా ముఖం చూచి "అమ్మా! నీవు అలా వుండటానికి కారణం ఏమని" అడిగాడు. నా కథ చెప్పగానే నా భర్తను పిలిచి, ఒక మందు యిచ్చినాడు. 15 రోజులు వాడగానే నాకు పూర్తి స్వస్థత చేకూరింది. ఈ మందు అనేక వందల సోదరీమణులకు వాడినాను. అమోఘంగా పనిచేసింది. ఈ మందును అసలు ధరకే పంపుతున్నాను. నాకు లాభం అవసరంలేదు. దేవుడు నాకు సర్వం యిచ్చివున్నాడు. ఎవరైనా ఈ జబ్బుతో బాధపడుతుంటే వెంటనే నాకు వ్రాయండి. స్వయంగా తయారుచేసిన మందును వి. పి. పి. ద్వారా రు. 2-14-0 లకు పంపుతాను. పోస్టేజి ప్రత్యేకం.

గమనిక: నాకు ఈ మందు మాత్రమే తెలుసు. ఇతర విషయాలు వ్రాయవద్దు

BIBI CHARAN PIARI (A.P.W.) NAKODAR, (Punjab).



గంగ గ్లాసుతో పానకం అందిచ్చింది

అతడు వస్తాడని ప్రతిదినం గంగ ఎదురు చూస్తూవుంది. ఠాకూర్ మగల రానేలేదు. హోలీపండుగ తిరిగి వచ్చింది. యువతులు గులాబిరంగు చీరలు కట్టేరు. రంగులు జల్లుకున్నారు. మైకూ బంగు తయారు చేయించాడు. గంగే తయారుచేసింది. ఇంటిముందు కంబళీలు పర్చేరు. రివాజు మనుషులు వచ్చిపోతున్నారు. కాని, కోఠారు గ్రామంనుండి ఎవ్వరూ రాలేదు. సాయంకాలమైనా ఆ గ్రామస్థుల జాడ కనిపించలేదు. గంగ అనిశ్చలంగా వుంది. లోనికీ బయటకీ ఊరికే తిరుగుతూవుంది. "కోఠారునుండి ఎవరయినా వచ్చారా?" అని పదేపదే అన్నను అడుగుతూ వుంది. "బంగు అంతా అయిపోయింది. కోఠారునుండి వారు వస్తే ఏం త్రాగుతారు?" అంది తండ్రితో.

"రాత్రికి వస్తారేమో. దగ్గరేకదా గ్రామం వస్తూవుంటే కనిపించకుండా వుంటారు" అన్నాడు తండ్రి.

రాత్రి అయింది. అయినా కోఠారు గ్రామస్థులు రాలేదు, వాళ్ళు వస్తారన్న ఆశ గంగ మనస్సులో ఇంకా మెదలుతూనేవుంది. ఆమె మందిరం దగ్గరకు వెళ్ళింది. వెళ్ళి మందిరం మిద్దె ఎక్కి కోఠారుగ్రామం దిశకు దృష్టిపోనిచ్చింది. వస్తున్న జాడ ఎవరికీ కనిపించడం లేదు. ఆ వెంటనే ఆమెకు కోఠారు గ్రామ పొలిమేరలో చిన్న మంట కనిపించింది. చూస్తూండగానే ఆ మంట ప్రజ్వలితమైపోయింది. "ఏమిటి! అక్కడ హోలీమంట ఈ దినం వెలిగింది. నిన్ననే వేయాలికదా. ఏమో అక్కడ పండితులు ఈనాడని చెప్పేరేమో. అందుకే రాలేదు" అనుకుంది గంగ.

ఇంటికి వచ్చి తండ్రితో చెప్పింది.

"పిచ్చిపిల్లా హోలీ మంట అన్ని ప్రదేశాల్లో నిన్ననే మండిపోయిందే" అన్నాడు తండ్రి

"గుడి మిద్దెపైనుండి నేను చూసివచ్చాను. నీకు నమ్మకం లేకపోతే నువు చూద్దువుగాని" అంది గంగ.

గంగ వెంట మైకూ మందిరం మిద్దెపైక వెళ్ళి చూశాడు. ఒక నిముషం అలా చూస్తూనే వుండిపోయాడు. ఏమీ మాట్లాడలేదు. క్రిందికి దిగిపోతున్నారు.

"బాబా, హోలి మంటగదా? మాత్రాపే వె నాన్నా?" అంది గంగ.

"హోలీ మంట కాదే పిచ్చిదానా, అది చితి. ఎవరో చనిపోయారు. అందుకే కాబోలు ఎవరూ కోఠారునుండి రాలేదు" అన్నాడు తండ్రి.

గంగ హృదయం గతుక్కుమంది. ఇంతలో "మైకూ దాదా. కోఠారు గరీబ్ సింహుడు అస్తమించాడు" అని ఎవరో క్రిందినుండి కేక వేశారు.

మైకూ క్రిందికి దిగి వెళ్ళిపోయాడు. ఆ కేక వినగానే గంగ అక్కడే కుప్పవలె కూలిపోయింది. తను ఎవరో, ఎక్కడ వున్నదో స్మృతి లేదు. ఆ దూరాన మండే చితినుండి లేచి గరీబ్ సింహుడు ఆమె వంక చూస్తున్నట్లనిపించింది. అవే కండ్లు. అదే ముఖం. అతన్ని ఎలా మరచిపోతుంది? ప్రతి సంవత్సరం హోలీ వస్తూనేవుంది. బంగు తయారౌతూనే వుంది. బృందగానాలు జరుగుతూనే వున్నాయి వసంతం జరుపుతూనే వున్నారు. గంగకి మాత్రం హోలి సదా దూరమైపోయింది.

★